vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను

వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే చిన్నబాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 74 బుధవారం , ఏప్రిల్ 15, 2026 , పేజీలు -08 వెల : 2 /-

## దేశానికి గాంధీ, అంబేడ్కర్

# రెండు కళ్లు



బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి

తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట

దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు

ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం

అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 14 :** దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్య్ర పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహి ంచిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లా డుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని

మిగతా2లో...

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో

# మహిళా రిజర్వేషన్లు

● చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం ● దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14 :** రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ

మిగతా2లో...

## బీహార్ నూతన సీఎంగా

# సమ్రాట్ చౌధరీ

- బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక
- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణం
- సీఎం పదవికి నితీశ్‌కుమార్ రిజైన్




2లో

## ఎపి పోలీస్ శాఖ

# కీలక నిర్ణయం

పెళ్లిళ్లు, పేరంటాలకు సెలవులు

జిల్లా ఎస్పీలకు లేఖలు రాసిన డిజిపి



2లో

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న

# ప్రజాప్రభుత్వం

● దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్ ● రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం ● అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు ● విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క



**ఖమ్మం,ఏప్రిల్ 14 :** దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న

మిగతా2లో...

## పదేళ్ల దుర్మార్గ పాలనలో

# లక్షల దోపిడీ

● కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి ● కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు ● కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్



**ఖమ్మం,ఏప్రిల్ 14 :** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ

మిగతా2లో...

## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం

# ఘనత కెసిఆర్‌దే


● గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది

● అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 14 :** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు.

మిగతా2లో...



# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

- ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మూజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా

మిగతా2లో...

## ప్రజలను బంట్రోతుగా

# చూస్తున్నారా?

● లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా ● ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు ● ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా..? ● రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14 :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మా ట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యా ఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు.

మిగతా2లో...

భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

వివరాలు 2లో

నేడు ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

వివరాలు 2లో

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతు న్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తు న్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# బీహార్ నూతన సీఎంగా సమ్రాట్ చౌధరీ

**పాట్నా,14 :**బీహార్ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత, ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరీ బాధ్యతలు చేపట్టనున్నారు. రెండు దశాబ్దాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా అప్రతిహతంగా పాలన సాగిస్తున్న సీఎం నితీశ్‌కుమార్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. నితీశ్ రాజ్యసభకు వెళ్లడంతో ముఖ్యమంత్రి రేసులో సమ్రాట్ చౌధరీ పేరు ప్రముఖంగా ప్రచారంలోకి వచ్చింది. మంగళవారం జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం విజయ్‌కుమార్ సిన్హా , బీజేపీ సీనియర్ నేత మంగళ్‌పాండే తదితరులు సమ్రాట్ చౌధరీ పేరును ప్రతిపాదించడంతో పార్టీ ఎమ్మెల్యేలు ఆయనను పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. బుధవారం లోక్‌భవన్‌లో చౌధరీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రముఖ ఓబీసీ నేత అయిన సమ్రాట్ చౌధరీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. బీహార్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తొలి బీజేపీ నేతగా ఆయన నిలువనున్నారు. 1990లో ఆర్జేడీలో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన.. అనంతరం జేడీయూలో చేరారు. 2017లో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

(మొదటి పేజీ తరువాయి)

అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷–లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.
గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు.

పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఎపి పోలీస్ శాఖ కీలక నిర్ణయం

**అమరావతి,ఏప్రిల్ 14 :**పండగలకు, పబ్బాలకు కుటుంబాలతో గడపలేక తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసు సిబ్బందికి ఊరటనిచ్చేలా ఎపి డిజిపి కార్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పుట్టినరోజు, పెళ్లి వేడుకలు వంటి ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలని డిజిపి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేస్తూ ,. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయ డం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా. మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు

# నేడు ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

**అమరావతి,ఏప్రిల్ 14 :** ఏపీలో ఇంటర్ ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను బుధవారం ఉదయం 10.31గంటలకు విడుదల కానున్నాయి. ఈ విషయాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఫలితాలను వెబ్‌సైట్లలోనూ పొందొచ్చు. అలాగే, మనమిత్ర ద్వారా వాట్సప్‌లోనూ (9552300009) ఈ ఫలితాలు పొందొచ్చని మంత్రి పేర్కొన్నారు. ఏపీలో ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మార్చి 23 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా పరీక్షల నిర్వహణకు నెల సమయం పట్టింది. దీంతో మూల్యాంకనం పూర్తి కావడంలో కొంత ఆలస్యమైనప్పటికీ అనుకున్న సమయానికన్నా ముందే ఫలితాలను విడుదలకు సిద్ధం చేయడం విశేషం. ఏపీ ఇంటర్ ఫలితాలతో పాటు దీనికి సంబంధించిన అప్‌డేట్స్‌ను వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

# భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

- ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



**సిద్దిపేట,ఏప్రిల్ 14 :** ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నా యని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. అమెరికా-ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మూజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగిందన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిణామాలను ప్రధాని మోదీకి ట్రంప్ వివరించారని తెలిపారు.

# నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

- ముగ్గురు పంచాయితీ కార్యదర్శుల సస్పెన్షన్

**నాగర్‌కర్నూల్,ఏప్రిల్ 14 :** నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంగూరు మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎ పంచాయతీ కార్యదర్శి పి.కిషన్, కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎ పంచాయతీ కార్యదర్శి పి. అర్జునయ్య, అలాగే కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎ పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రేమచంద్‌లను విధుల నుండి సస్పెండ్ సస్పెండ్ చేశారు. అదేవిధంగా పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన కారణంగా వంగూరు, కొల్లాపూర్ మండలాల పంచాయతీ అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# కాకతీయ యూనివర్శిటీ లా కాలేజీ హాస్టల్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**వార్తాపత్రిక:హనుమకొండ,ఏప్రిల్ 14 :** చారిత్రక ఓరుగల్లు గడ్డపై,జ్ఞానానికి నిలయమైన కాకతీయ విశ్వవిద్యాలయ న్యాయ కళాశాల పురుషుల వసతి గృహం ఒక చారిత్రక ఘట్టానికి వేదికైంది.ఆధునిక భారత నిర్మాణ శిల్పి,అపర మేధావి,భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను హాస్టల్ విద్యార్థులు అద్భుతమైన రీతిలో నిర్వహించారు.ఇది కేవలం ఒక ఉత్సవం కాదు...ఇది ఒక ఆలోచనా సదస్సు,ఒక సామాజిక యజ్ఞం,మరియు భావి న్యాయ నిపుణుల ఆశయ ప్రకటన.మంగళవారం ఉదయం లా హాస్టల్ ప్రాంగణమంతా ఒక నూతన ఉత్తేజంతో నిండిపోయింది.విద్యార్థులు తమ వసతి గృహాన్ని సుందరంగా అలంకరించి,అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిం రు.ధూపదీప నైవేద్యాలతో,వేద మంత్రోచ్ఛారణల తరహాలో గంభీరమైన నినాదాల మధ్య బాబాసాహెబ్‌కు నీరాజనాలు పలికారు."జై భీమ్"అనే నినాదం కేవలం ఒక పదంలా కాకుండా,ప్రతి విద్యార్థి గుండె చప్పుడై మారుమోగింది.ఈ కార్యక్రమంలో వసతి గృహ విద్యార్థి ప్రతినిధులు ప్రసంగిస్తూ,అంబేద్కర్ న్యాయశాస్త్రానికి చేసిన కృషిని కొనియాడారు."న్యాయవాద వృత్తి అనేది కేవలం సంపాదన మార్గం కాదు,అది సమాజంలోని అన్యాయాలను ఎదిరి ంచే ఆయుధం"అని వారు ఉద్ఘాటించారు.అంబేద్కర్ స్వయంగా ఒక న్యాయవాదిగా అణగారిన వర్గాల తరపున ఏ విధంగా పోరాడారో,నేటి విద్యార్థులు కూడా అదే బాటలో నడవాలని తీర్మానించారు.హాస్టల్ లోని విభిన్న ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులందరూ కులమతాలకు అతీతంగా,ఏకతాటిపై నిలిచి ఈ వేడుకను నిర్వహించడం ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చింది."మేమంతా ఒక్కటే,మా మార్గం అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గమే"అని చాటిచెప్పారు.విద్యావంతులుగా ఎదిగి, సమాజంలో ఉన్న ఆర్థిక,సామాజిక అసమానతలను తొలగి ంచడమే తాము అంబేద్కర్ కు ఇచ్చే అసలైన కానుక అని విద్యార్థులు ప్రకటించారు.అంబేద్కర్ ఇచ్చిన "బోధిం చు,సమీ ంకరించు,పోరాడు"అనే తారకమంత్రాన్ని హాస్టల్ గోడలపై మాత్రమే కాదు,ప్రతి విద్యార్థి తన మనసులో నిలుపుకున్నాడు.న్యాయ గ్రంథాల అధ్యయనంతో పాటు,సామాజిక స్పృహను పెంపొందించుకోవాలని,ప్రతి చట్టం వెనుక ఉన్న మానవీయ కోణాన్ని అర్థం చేసుకోవాలని చర్చించారు.విద్యార్థులు తమ విద్యా ప్రస్థానంలో ఎదురయ్యే సవాళ్లను అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో,ఎక్కడా చిన్న అపశ్రుతి దొర్లకుండా నిర్వహించిన ఈ కార్యక్రమం పట్ల కళాశాల యంత్రాంగం హర్షం వ్యక్తం చేసింది ప్రిన్సిపాల్ గారు విద్యార్థుల సమన్వయ శక్తిని, వారి నాయకత్వ లక్షణాలను ప్రత్యేకంగా అభినందించారు.భావి న్యాయవాదులుగా సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తి ఈ విద్యార్థులకు ఉందని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరూ సమష్టిగా ప్రతిజ్ఞ పూనారు.రాజ్యాంగ విలువల పరిరక్షణలో,ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో తాము ముందుంటామని హామీ ఇచ్చారు.ఈ వేడుక కేవలం ఫోటోలకు,నినాదాలకు పరిమితం కాకుండా,ప్రతి విద్యార్థిలో ఒక నూతన ఆలోచనా దృక్పథాన్ని నింపింది.ఈ కార్యక్రమం కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.న్యాయ విద్యార్థులు తమ వసతి గృహాన్ని ఒక చైతన్య కేంద్రంగా మార్చడం శుభపరిణామం.బాబాసాహెబ్ ఆశయాలు నిరంతరం వర్ధిల్లాలని,అక్షరమే ఆయుధంగా న్యాయ పోరాటం సాగాలని కోరుకుందాం.

# న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ అధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ కు నివాళులు





**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్ 14:** రాజ్యాంగ కర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ (బ్రు స్లీ ) అధ్యర్యంలో కుంగ్ ఫు విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ 1891 లో మధ్యప్రదేశ్ లో జన్మించిన ఈయన తీవ్రమైన సామాజిక వివక్ష ను ఎదుర్కున్నారనీ అయినా విద్యను ఆయుధం గా చేసుకొని ఉన్నత చదువులు చదివి భారతదేశం లోనే విద్యావంతుల్లో ఒకరిగా నిలిచారు. అంతేకాకుండా ఆయన రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని రచించి దేశ పౌరు లందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరాభావం కల్పించడం లో కీలకపాత్ర పోషించారు. అందుకే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథం లో తీసుకెళ్లి రాజ్యాంగ నిర్మాణం లో ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**- పాల్గొన్న ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**
**- నూతన విగ్రహ ఏర్పాటుకు హామీ**

**వార్త పత్రిక భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ :** ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అరికెళ్ల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పొదెం వీరయ్య మరియు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే పట్టణంలో అంబేద్కర్



నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ దొర, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు మెంబర్లు చెంచు చిన్న సుబ్బారావు, నిట్ట రాజు, అశోక్ ఐక్యవేదిక ప్రతినిధులు పాల్గొన్నారు. ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఐక్యతతోనే సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు.

ఈ వేడుకల్లో నాయకులు ఈటే రాజేశ్వరరావు, మునాఫ్, గురజాల వెంకటేశ్వర్లు, ముర్ల రమేష్, ముద్దా పిచ్చయ్య, బొలిశెట్టి రంగారావు, భీమపాక పెదరాజు, చాట్ల రవికుమార్,తోకల



దుర్గాప్రసాద్, దాసరి శేఖర్, తెల్లం రమణయ్య, తంబళ్ల వెంకటేశ్వరరావు, కల్లూరి జయ బాబు, కోటా కిషోర్ మహారాజ్, రవ్వ బద్రమ్మ, పొడుతూరి ప్రేమ్ సాయి, కుంజ శ్రీను, బాల నర్సారెడ్డి, ఈమంది నాగేశ్వరరావు, జిందా, లకావత్ వెంకటేశ్వర్లు,ఇసంపల్లి ముత్యం, అడ్వకేట్స్ పడిసిరి శ్రీనివాసరావు, పేరాల నాగరాజు,అంబేద్కర్, ఏర్పుల వెంకన్న, కొప్పుల వెంకట్ మహారాజ్, వలదాసు వెంకట నరసమ్మ, వేల్పుల సూర్య వాణి, గుండె సుహాసిని, పందాల సరిత,అడబాల వెంకటేశ్వర్లు, రత్నం రమాకాంత్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మేధావులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి

**- ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇప్పలపల్లి దర్శన్ ఆధ్వర్యంలో**
**- సామాజిక న్యాయమే లక్ష్యంగా అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి**



**వార్త పత్రిక షాద్ నగర్ ఎప్రిల్ 14:** రంగారెడ్డి షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల్ కొండన్నగూడ గ్రామంలొ ?రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలు సమాజానికి ఎంతో గొప్పవని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహనికి నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించే సమాజ నిర్మాణం కోసం మనమంతా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చూపిన స్ఫూర్తితోనే ముందుకు సాగాలని, ఆయన మార్గం ఎల్లప్పుడూ సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండన్న గూడా సర్పంచ్ అనురాధ సురేష్ గౌడ్ ఉపసర్పంచ్ చేగుటి నర్సింహులుపంచాయతీ కార్యదర్శి నాగమణి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్ వార్డు మెంబర్లు మాజీ వార్డ్ మెంబర్లు అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చుకున్న యువకులు గ్రామస్తులు జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనని స్మరించుకొని అంబేద్కర్ జయంతిని విజయవంతం చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షకుడు, ప్రపంచ మేధావి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**- అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం**
**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**- హాజరైన టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**
**- అంబేద్కర్ జయంతి సందర్భంగా యువ నేత జాంగారి రవి ఆధ్వర్యంలో ఘన నివాళి**
**- హాజరైన ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు,దళిత, గిరిజన, బిసి, ప్రజా సంఘాలు, జేఏసీ నేతలు, ఎంఆర్పిఎస్ , టిఎంఆర్పిఎస్, ఉద్యమ కారులు**





**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్14:** భారతదేశ రాజ్యాంగ నిర్మాత, సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల నిర్దేశ, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, గొప్ప సంఘసంస్కర్త, ప్రపంచ మేధావి, న్యాయశాస్త్ర కోవిదుడు అణగారిన వర్గాల ఆరాధ్య దైవం, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తూచా తప్పకుండా కొనసాగిస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. 135 వ జయంతి సందర్భంగా షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు జాం గారి రవి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే ఘనంగా నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ

అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు,

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ గారి రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. ప్రదాత.. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తుంది అని తెలిపారు,

డాక్టర్ అంబేద్కర్ గారి పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు

బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని అన్నారు.ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని

ఆయన రాసిన రాజ్యం గం దేశంలోని అందరికి హక్కులు కల్పించి భారత దేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన ఘనత ఆయనది అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు

టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు , షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ దళిత గిరిజనుల కోసం జీవితాంతం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులను చేయడమే అసలైన నివాళి అని, అంబేద్కర్ దేశ కుల, మత స్తితి గతుల్ని మార్చి భవిష్యత్ కు బాటల్ని వేశారు అని అన్నారు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారని బక్కని అన్నారులిషాద్ నగర్ కాంగ్రెస్ దళిత నాయకుడులిజాంగారి రవి మాట్లాడుతూ

అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు,


తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ గారి రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని జాం గారి రవి అన్నారు ,మనుస్మృతి ఆచారాలను సమాధి చేసిన ఘనత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారికే దక్కుతుందని

జాంగారి రవి తెలిపారు,అంబేద్కర్ సాగించిన విద్యా ప్రయాణం నేటి యువతకు మార్గదర్శకమన్నారు. తోటి విద్యార్థులతో క్లాస్ రూమ్ లో కూర్చునే అవకాశం లేక, వీధిదీపాల కింద చదువు కొనసాగించిన అంబేద్కర్ గారు న్యూయార్క్‌లో ఎంఏ, పీహెచ్‌డీ పూర్తిచేశారంటే ఆయన సంకల్పం ఎంత గొప్పదై ఉంటుందో మనమంతా తెలుసు కోవాలని జాం గారి రవి తెలిపారు ఈకార్యక్రమంలో,మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ ,కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘు నాయక్,పట్టణ సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి, గంగన్న గూడ దామోదర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువ నేత , కేకే కన్స్ట్రక్షన్ అధినేత కేకే కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నేతలు, పంచాయతీ రాజ్ చాంబర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబాధేపల్లి సిద్దార్థ, కాంగ్రెస్ యువ నేత జాంగారి రవి, కాంగ్రెస్ గిరిజన నేత శ్రీను నాయక్, నేతలు దంగు శ్రీనివాస్ యాదవ్ , జమల్ పూర్ చందూలాల్,సోలీపుర్ శ్రీశైలం గౌడ్, బాలు నాయక్, నెహ్రూ నాయక్,మధవులు యాదవ్,సర్పంచు చందు నాయక్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, ఎం ఆర్పి ఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోల్లా నర్సిం హ్మ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగాపగ అనిల్ కుమార్ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగి సాయిలు,గణేష్ నాయక్, రాజు నాయక్, టి ఎం ఆర్పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగాపగా జంగయ్య,మండల ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, యువ నాయకుడు గుట్ట రాజు, మార్గం రాజేష్, షాద్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్స్ పెంటయ్య, దిలీప్ కుమార్,మురళి మోహన్ ,రాజు నాయక్, బచ్చలి నరేష్, ముబారక్,జేఏసీ నేతలు ఎం జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పి శెట్టి కర్ణకర్ ,నక్క బాలరాజు యాదవ్,నర్సింహులు, గొర్ల రాము,కృష్ణయ్య, సురేష్ కుమార్ ,రవీంద్రనాథ్,మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భేరి లింగం,సీనియర్ సిటిజన్ టౌన్ అధ్యక్షుడు ఎర్ర నర్సింహులు, క్రాంతి కుమార్ , ఎంఆర్వో వెంకటేష్ ప్రసాద్,కత్తి చంద్రశేఖర్ అప్పా, మేకల వెంకటేష్ , తంగెడ్ పల్లి శంకర్, గడ్డమిధీ రమేష్, గడ్డం శ్రీనివాస్ , గొర్ల రాము నర్సింహులు, బుచ్చన్న, అర్జున్ కుమార్, జంగయ్య, బిష్వ కృష్ణయ్య,అశోక్,

గడ్డం జంగయ్య,యువసత్త అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్,సిందం విటలయ్య, రాములు, శ్రీను నాయక్, కావాలి యాదయ్య ఒజయ్య, దాసరి అనంతయ్య, రమేష్, దుస్కల్ రాజు,శివారెడ్డి సునీల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగ్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు..

**- పాల్గొన్న టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి**



**వార్తాపత్రిక నార్సింగ్:** అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన చిరస్మరణీయుడుడాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి మరియు గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ , నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్ , నార్సింగి మున్సిపల్ మాజీ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం మాజీ కౌన్సిలర్ ఉషారాణి..



**వార్తాపత్రిక గండిపేట్:** నార్సింగ్ మాజీ కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన చిరస్మరణీయుడు మన బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ గారు చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుంది అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మన మంతా కట్టుబడి పని చేయాలి. సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన మార్గంలోనే మనమంతా ముందుకు నడవాలి ఆ మహనీయుడు 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రపంచమంతా ఘనంగా నివాళులు అర్పించాలన్నారు, ఆ మహనీయుని ఆశ సాధన కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## న్యాయ కోవిదుడు, రాజునీతిజ్ఞుడు, అలుపెరుగని పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- పట్లోళ్ల కార్తీక్ రెడ్డి రాజేంద్రనగర్ భారత రాష్ట్ర కమిటీ అధ్యక్షు**



వార్త రిపోర్టర్ గండిపేట్: బండ్లగూడ అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మాట్లాడుతు ఆర్థిక వేత్తగా, న్యాయ శాస్త్రంలో తనకంటూ ఒక ముద్ర వేస్తూ స్వాతంత్ర పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర బి.ఆర్ అంబేద్కర్, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రతి ఒక్కరికి సమ న్యాయం జరగాలని సంకల్పంతో పోరాటం గొప్ప విషయమని కొనియాడారు. అదేవిధంగా భాంత రాజ్యాంగ నిర్మాతగా అవతరించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పటోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో, పూలపల్లి కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రేమ్ గౌడ్, నాగరాజు, తలారి ప్రవీణ్ కుమార్, తలారి పాండు, డప్పు నవీన్, తలారి పెంటయ్య, ఆంకం గోపాల్, రాముడుయాదవ్, శాంతి నాయక్, వివిధ పార్టీల నాయకులు,
అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి

**- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**



వార్త ప్రతిక :-తొర్రూరు :రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ.రెడ్డి.తెలిపారు.హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఝాన్సీ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఆయా రంగాల్లో కృషిచేసిన పలువురికి హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో పురస్కారాలు ప్రధానం చేశారు.హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ తో కలిసి ఝాన్సీ రెడ్డి మాట్లాడారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆయన రాజ్యాంగ స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం నడుస్తోందని స్పష్టం చేశారు. దళితులు, అణగారిన వర్గాల అభివృద్ధి, విద్య, ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో పాలన సాగుతోందని,ఇది దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడే ప్రభుత్వం అని పేర్కొన్నారు. విద్య ఒక్కటే పేదల బతుకులను మారుస్తుందని అంబేద్కర్ చెప్పిన మాటలను అనుసరిస్తూ ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు.దళిత, ఆదివాసీ విద్యార్థుల కోసం మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచినట్లు వివరించారు.దళిత వర్గానికి చెందిన వ్యక్తికి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రిగా అవకాశం కల్పించడం ద్వారా, సామాజిక సమానత్వానికి ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని,ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు.హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ జస్టిస్ సేవలు ప్రశంసనీయమని, హక్కుల కోసం సంస్థ పనిచేయడం అభినందనీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు గొల్లపెల్లి మహేష్. అశోక్ గౌడ్, డివిజన్ కమిటీ సభ్యులు కుమ్మరి రామ్మూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్,మండల ప్రెసిడెంట్ ఉమేష్,సతీష్,కుంభం మహేష్ గౌడ్,శ్రీనివాస్,మహంకాళి మల్లేష్, పాల్గొన్నారు.

## బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యములో జై భీమ్ ర్యాలీ విజయంతం



వార్తాపత్రిక ప్రతినిధి అనంతపురం :శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ పట్టణంలో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో నేడు పెనుకొండ వై జంక్షన్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు జరిగిన జై భీమ్ ర్యాలీ లో బహుజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,బహుజన జెండాలు చేతపట్టుకొని జై భీమ్ జై భీమ్ అని నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది.అనంతరం పెనుకొండ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన అంబేద్కర్ జయంతి సభను ఘనముగా నిర్వహించినారు.ఈ కార్యక్రమములో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ,హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి,రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,సుదర్శన్ రాజ్ ఏపీ యం ఐ పి ప్రాజెక్ట్ డైరెక్ట్,డిప్యూటీ అకౌంట్ ఆఫ్ సేల్స్ టాక్స్ బి.యన్.సుబ్బన్న,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరి గంగాధర్,బహుజన చైతన్య వేదిక ఉపాధ్యక్షులు రంగేపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్, రాయలసీమ ఉపాధ్యక్షులు చల్లపల్లి ఈశ్వర్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనంద్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున,రాష్ట్ర గౌరవ సలహాదారులు రొద్దశీ బాబు, యంగ్ ఇండియా వెంకటేశులు,కర్ణాటక రూరల్ బ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగి బాబు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు రామాంజినప్ప,రంగేపల్లి కదిరప్ప,రామదాసు, నరేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**- మానవ హక్కుల అవగాహన సదస్సు నేషనల్ హ్యూమన్ రైట్స్**
**- ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆద్వర్యంలో**



ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :ములుగు జిల్లా మేడారంలో జిల్లా అధ్యక్షుడు జి.లక్ష్మణమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా మేడారం గ్రామ సర్పంచ్ పీరీల భారతి–
వెంకన్న రీజనల్ ఇన్చార్జి పాయం జయబాబు దొర, కిషోర్ పాసి మరియు ముఖ్య అతిథిగా సంస్థ జాతీయ చైర్మన్ ఆనంతుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సంధ్భంగా జాతీయ చైర్మన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సంధ్భంగా ఈ మానవ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించడం శుభపరిణామం అని తెలిపారు. రాజ్యాంగంలో పేద, దళిత,మధ్యతరగతి ప్రజల అభ్యున్నతికి ప్రాథమిక హక్కులను పొందుపరిచిన గొప్ప మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి అని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగాన్ని పాట్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. అట్లాగే ప్రభుత్వ అధికారులే మానవ హక్కుల అవగాన తరగతులు నిర్వహించాలని కోరారు ఇలా చేయడం వల్ల ప్రతీ ఒక్కరూ వారి హక్కులను తెలుసుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధనకార్యదర్శి కేశవరావు, ఉపాధ్యక్షులు అట్టం కృష్ణ, మహిళా కార్యదర్శి కోర్గట్ల సరిత, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పాసి కిషోర్, ఆలెం శర్మ రావు, గొగ్గల నారాయణ, అలకుంట వనిత– కృష్ణ , పి. వెంకన్న, నాలి సావిత్రి, సమ్మక్క పూజారి సిద్దబోయిన లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగిస్తాం, సర్పంచ్ ఆర్. నర్సిములు



వార్త పత్రిక / ఉట్కూర్ మండలం :డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఇవే మా కన్న నివాళులు
ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ ఆర్. నర్సిములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ని నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ.సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలతో భారత రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ గారు భారత ప్రజాస్వామ్యానికి అజరామరమైన పునాది వేశారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమైనది. ఆయన చూపిన మార్గం ఈరోజు కూడా సమాజానికి దిశానిర్దేశం చేస్తోంది.
అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి. బోధించు,సమీకరించు, పోరాడు అనే ఆయన పిలుపు సమాజంలో చైతన్యాన్ని కలిగించింది. సమాన అవకాశాలు, సామాజిక న్యాయం సాధించడంలో ఆయన సిద్ధాంతాలు మనకు మార్గదర్శకం.ఈ సందర్భంగా అంబేద్కర్ గారి ఆశయాలను మనందరం ఆచరణలో పెట్టాలని, సమానత్వం కలిగిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిస్తున్నాను. ప్రతి పౌరుడు ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమగ్ర అభివృద్ధి సాధించాలి.చెప్పారు. ఈ కార్యక్రమంనికి ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మరణించిన కార్మికుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు ఆదుకోవాలి

**- తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**





వార్త పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 : మరణించిన కార్మికుల కుటుంబాలను మున్సిపాలిటీ అధికారులు ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ సర్కిల్ పరిధిలో శాస్త్రి పురం దానమ్మ జోపిడి ప్రాంతంలో పరమేశ్వరి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్ ఎచ్ జి ) లొ 15 సంవత్సరాల నుండి పారిశుద్ధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న ప పి.బాలమణి, వయసు:50 సంవత్సరాలు, నివాసం: పెద్ద షాపూర్ (గ్రామం) శంషాబాద్ (మండలం) ఆమెకు నలుగురు ఆడపిల్లలు ఈరోజు ఉదయం అకస్మాత్తుగా మరణించడం జరిగిందని . మరణించిన కార్మికురాలీ విషయం తెలుసుకున్న తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మున్సిపల్ అధికారులతో మాట్లాడారు . మరణించిన కార్మికురాలి కుటుంబానికి ద హ న సంస్కారాల ఖర్చులు ఇవ్వాలని. మరణించిన కార్మికురాలీ కుటుంబాని ఈరోజు వనంపల్లి జైపాల్ రెడ్డి, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ఎఫ్ఏ) లు విక్రమ్, శ్రీకాంత్, వెంకటేష్, రాజేంద్రనగర్ మండల ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్, సాయిలు, రాజు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి వారి గ్రామానికి పెద్ద షాపూర్ కు వెళ్లి ఆమె కుమార్తెకు 20వేల రూపాయలు దాన సంస్కారాల ఖర్చులు ఇవ్వడం జరిగిందన్నారు . అనంతరం బాలమణి ప్రార్థివ దేవానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని చెప్పారు . దాన సంస్కారాలు పూర్తి అయిన తర్వాత వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం పెట్టిస్తామని కుటుంబం సభ్యులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు:నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



వార్తాపత్రిక:టేకులపల్లి,ఏప్రిల్ 14 :భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక సమరయోధుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం టేకులపల్లి మండలంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సులానగర్ మరియు టేకులపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సమానత్వం,సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు నేడు దేశానికి దిశానిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎంపీడీఓ మల్లీశ్వరి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవా నాయక్,కోరం సురేందర్,అలాగే మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత దేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- మైలార్ దేవులపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



వార్తపత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 : భారతదేశం లోనిత్యాన్ని విష్యవ్యాప్తం చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మై లార్ దేవులపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ మున్సిపాలిటీ బస్ స్టాండ్ చౌరస్తా లో నిర్వహించిన అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి ఉత్సవాలలో అతిధులుగా వ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి, పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ మహనీయుడు చూపిన బాటలో యువకులందరూ ముందుకు సాగాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మరియు శంషాబాద్ స్థానిక ముఖ్య నాయకులు బతుకు శ్రీనివాస్ యాదవ్ వంశీ యాదవ్ రాహుల్ విజేందర్ శ్రీకాంత్ ,
కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

**- ఘనంగా 135 వ జయంతి వేడుకలు**
**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**






వార్త పత్రిక, రాజేంద్రనగర్, ఏప్రిల్ 14, :డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూడాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడని, ఆయన చూపిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని,ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామరావు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు



వార్తాపత్రిక:టేకులపల్లి,ఏప్రిల్ 14 :భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు టేకులపల్లి మండల కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్కనేని సురేందర్,దాల్సింగ్,మరియు,సర్పంచ్ లు బోడ బాలు నాయక్,లకావత్ నాకా నాయక్,రామా నాయక్,చీమల సత్యనారాయణ పాల్గొని వేడుకలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్. సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలకు విద్య,సమానత్వం మరియు సామాజిక న్యాయం చేకూరాలని ఆయన నిరంతరం తపించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో నడవాలని,కులమతాలకు అతీతంగా సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని"వారు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అంబేద్కర్ జీవిత చరిత్రను చదివి,ఆయన పట్టుదలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# గుంతలు పూడ్చి.మానవత్వం చాటి

**- రోడ్డు ప్రమాదాల నివారణకు ఉపాధ్యాయుల కృషి**







వార్త ప్రతిక :-తొర్రూరు :అది తొర్రూరు పట్టణంలోని రద్దీగా ఉండే జాతీయ రహదారి. ఆ దారి గుండా నిత్యం వేలాదిమంది ప్రయాణిస్తుంటారు. విశ్రాంతి భావన సమీపంలోని జాతీయ రహదారి భారీ వాహనాల సంచారంతో రోడ్డు గుంతలతో మరమ్మతుకు గురైంది. నిత్యం గుంతల్లో పడి ద్విచక్ర వాహనదారులు , ఇతర వాహనదారులు గాయాల పాలవుతున్నారు. గాయాల పాలవుతున్నారు. దాన్ని గమనించిన స్థానిక ఉపాధ్యాయులు దర్గా హుస్సేన్, నట్టే శేఖర్ లు గుంతలు పూడ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. సిమెంటు, ఇసుక, తీసుకువచ్చి గుంతల్లో పోసి పూడ్చి వేశారు.
అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు సెలవు కాగా అదే రోజున సేవా కార్యక్రమానికి శ్రీకారం .చుట్టారు. ఉపాధ్యాయుడు దర్గా హుస్సేన్ స్వామి వివేకానంద కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా కొనసాగుతుండగా, నట్టే శేఖర్ బ్యాట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా. కొనసాగుతున్నాడు. గుంతలు పడి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నా అధికారులు స్పందించకపోగా ప్రభుత్వ ఉపాధ్యాయులు గుంతలను పూడ్చడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారి సేవా నిరతిని స్థానికులు ప్రశంసిస్తున్నారు. సామాజిక బాధ్యతతో గుంతలు
పూడ్చినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**- ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు**
**- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయ్ మోహన్**

చౌటుప్పల్, ఏప్రిల్ 14,(వార్త పత్రిక);డా. బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వలిగొండ రోడ్డు అంబేద్కర్ విగ్రహా నికి చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ విజయ్ మోహన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయ్ మోహన్ మాట్లాడుతూ, "భారత రాజ్యాంగ నిర్మాతగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన మహనీయుడు డా. అంబేద్కర్. ఆయన చూపిన బాటలో నడిచి,విద్య,సంఘటితం, పోరాటం అనే స్ఫూర్తితో సమాజంలో అందరూ సమానంగా ఎదగాలి. గ్రామాభివృద్ధికి యువత ముందుకు రావాలి"అని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పిల్లలను తప్పని సరిగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే గ్రామ పంచాయతీలకు,స్థానిక సంస్థలకు అధికారాలు దక్కాయని
గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# గ్రామ భద్రతకు నూతన దిశ
## అందనాలపాడులో సీసీ కెమెరాల ఏర్పాటు



సిరోలు ఏప్రిల్ 14 (వార్త పత్రిక ) :మహబూబాబాద్ జిల్లా సీరోలు మండల కేంద్రంలోని అందనాలపాడు గ్రామ పంచా యతీ సర్పంచ్ బానోత్ రాము ఆధ్వర్యంలో గ్రామ భద్రతకు కీలక చర్యలు చేపట్టారు. సాధు తండా, కొత్త తండా మరియు అందనాలపాడు గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటుచేశారు. ఈ చర్యలతో చోరీలు, అనుమానాస్పద కదలికలు, రోడ్డు ప్రమాదాలపై పర్యవేక్షణ మరింత బలోపేతం కానుంది. గ్రామస్తుల్లో భద్రతాభావం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ పాషా, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణలో ఇది కీలక ముందడుగు అని ప్రజలు అభిప్రాయపడ్డారు.

# హనుమాన్ తోరణాల తొలగింపుపై భక్తుల ఆగ్రహం

**- ప్రధాన రహదారిపై బైఠాయింపు.. దిగివచ్చిన అధికారులు**




డోర్నకల్ ఏప్రిల్14 (వార్త పత్రిక ) :స్థానిక పట్టణంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ నెల 2న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భక్తులు పురవీధుల్లో ఏర్పాటు చేసిన తోరణాలను మంగళవారం మున్సిపల్ సిబ్బంది తొలగించడమే ఇందుకు కారణం. అధికారుల తీరుపై మండిపడిన హనుమాన్ భక్తులు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు.
?ఈ సందర్భంగా లకన్ వ్యాస్ మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తోరణాలు తొలగించడం సరికాదని, వాటినితిరిగి అలంకరించే వరకు కదిలేది లేదని భీష్మించారు. సమాచారం అందుకున్న ఎస్సై గడ్డం ఉమ ఘటనా స్థలానికి చేరుకుని భక్తులతో చర్చలు జరిపి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం సాయంత్రం మున్సిపల్ సిబ్బందితో తోరణాలను తిరిగి యథాస్థానంలో ఏర్పాటు చేయించారు.
?తోరణాల పునరుద్ధరణకు సహకరించిన మున్సిపల్ కమిషనర్, ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, పోలీసు సిబ్బందికి హనుమాన్ భక్త మండలి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణమంతా శ్రీరామ్ నినాదాలతో మారుమోగింది. కార్యక్రమంలో మైనార్టీ మోర్చా అధ్యక్షులు రెహమాన్,జానయ్య, సునీల్ పాట్ని, చంటి
బానోత్ గణేష్ నాయక్, బాసాని నాగేశ్వరావు,హనుమంతు,సుమన్ నాగరాజు,మైన్ పాష,రవి,నరేష్ జైన్,ఉపేందర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం: ఇన్స్పెక్టర్ చంద్రమౌళి..


**- అర్ధరాత్రి వేళ పశువుల కొమ్ములకు రేడియం స్టిక్కర్లు.. మైనర్ డ్రైవింగ్పై పోలీసుల సీరియస్**




డోర్నకల్ ఏప్రిల్ 14 (వార్త పత్రిక) :మండలంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలను గుర్తించి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రమాదకర మూలవ ు ల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రెడ్ స్టిక్కర్లు అమర్చారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, వారికి మార్జిన్ అంచనా తెలియక ప్రమాదాలకు గురవుతు న్నారని హెచ్చరించారు. వేసవి కాలంలో రోడ్డుపై గేదెలు, ధాంబర్ రోడ్డు ఒకేలా కనిపించే పరిస్థితుల్లో వాటి కొమ్ములకు రెడ్ స్టిక్కర్లు వేయాలని సూచించారు. ఈ చర్యలతో ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.

# నందిపాడులో ఘనంగా క్రిస్టియన్ యూత్
## రిట్రీట్ యువతకు బహుమతుల ప్రదానం

**- అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు ఆధ్యాత్మిక వికాసంపై ప్రత్యేక దృష్టి**




ఉదయగిరి ఏప్రిల్ 14 వార్తాపత్రిక :దుత్తలూరు మండలం నందిపాడు గ్రామంలోని జయశాలి ప్రార్థన మందిరంలో క్రిస్టియన్ యూత్ రిట్రీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది యువకులు, యువతులు హాజరై ఆధ్యాత్మిక ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ జాషువా దేవుని వాక్య సందేశాన్ని అందిస్తూ యువతలో విశ్వాసం, నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం బైబిల్ క్విజ్, బైబిల్ పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన యువతీ యువకులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అనేకమందికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది. అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎడ్వర్డ్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత స్ఫూర్తి, భారత రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి వివరించారు. మరోవైపు స్థానిక సంఘ కాపరి పాస్టర్ సి. హెచ్. బరబ్బాస్ క్లింటన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, రాజ్యాంగం అందించిన హక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ యూత్ రిట్రీట్ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన యువకులు, యువతులు, పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువతలో ఆధ్యాత్మిక వికాసం, సామాజిక చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ కార్యనిర్వాహకుడు ఎడ్వర్డ్ సమర్థవంతంగా నిర్వహించగా, కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## మేరా యువ భారత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు విజయవంతం




వార్త ప్రతిక :-పాలకుర్తి :భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మేర యువ భారత్ వరంగల్, తెలంగాణ వారి సహకారంతో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబ ద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను స్మరిం చుకుంటూ సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యతపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## కెవిపిఎస్, సిఐటియు ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి.ఘనంగా జయంతి

**- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**



వార్త ప్రతిక :-మరిపెడ :2014 లో అధికారంలో కూర్చున్న బిజెపి ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య భారత రాజ్యాంగంపై దాడి చేస్తుందని ఈ దాడిని ఈ దేశ పౌరులు తిప్పి కొట్టాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత న్యాయవాది, బడుగు జీవుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా సిఐటియు జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య, నందిపాటి వెంకన్న తో కలిసి లచ్చ య్య అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వార్డు సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ, మాజీ సభ్యురాలు జిన్న మాధవి, కెవిపిఎస్ నాయకులు జిల్లా ఎల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు,
ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పదో వార్డు అభివృద్ధి కి కృషి చేస్తా 10వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్



వార్త ప్రతిక :-తొర్రూరు :తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు అభివృద్ధికి కృషిచేస్తానని కౌన్సిలర్లు ముద్దసాని సురేష్ తెలిపారు. మంగళవారం పదోవ వార్డు పరిధిలోని నాగువన్న గుడి సమీపంలో కెనాల్ లో గడ్డి, చెత్త పేరుకపోవడంతో నీరు మొత్తం వరి పంట పొలాలు, నాగువన్న గుడిలోకి రావడంతో వెంటనే స్పందించిన కౌన్సిలర్లు ముద్దసాని సురేష్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావన్, మున్సిపల్ కమీషనర్ సహాయంతో కెనాల్లోని చెత్తను తొలగించడంతో వరి పంట పొలాలు నష్ట జరగకుండా చర్యలు తీసుకున్నాడు. కౌన్సిలర్ ముద్దసాని సురేష్ ముందస్తు అలర్ట్ అయి తగు చర్యలు తీసుకోవడంతో వరిపంట వేసి రైతులు, వ్యవసాయ దారులు భారీనష్టం నుండి బయటపడ్డారు. దీంతో కౌన్సిర్ ముద్దసాని సురేష్ చేసిన సహాయ చర్యలకు రైతులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## అగ్నిమాపక వార్షికోత్సవ పోస్టర్ను రిలీజ్ చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జయపాల్ రెడ్డి



వార్తాపత్రిక నార్సింగ్: తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ డిపార్ట్మెంట్ అగ్నిమాపక వారోత్సవాలు 14 - 20 ఏప్రిల్. పోస్టర్ విడుదల చేసిన పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి. అగ్నిమాపక సేవలు, అభినందియమని, కొనియాడారు, ఈ కార్యక్రమంలో అగ్నిమాకపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా.. నివాళులు అర్పించిన జర్నలిస్ట్ బూర్గుల రమేష్..



వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్ 14:భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఫరూఖ్ నగర్ మండల పరిధిలో బూర్గుల గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించిన జర్నలిస్ట్ బూర్గుల రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప పునాది అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని గుర్తు చేశారు. పాత్రికేయ వృత్తి ప్రజాస్వామ్యానికి నాల్గో స్థంభమని, అంబేద్కర్ చూపిన మార్గంలో న్యాయం, నిజాయితీ, సమానత్వం కోసం పనిచేయడం ప్రతి జర్నలిస్ట్ బాధ్యత అని పేర్కొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ :ఎమ్మెల్యే కోరం కనకయ్య



వార్తాపత్రిక:టేకులపల్లి,ఏప్రిల్ 14 :రాష్ట్రంలో రేవంతన్న నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. మంగళవారం టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన 73 మంది లబ్ధిదారులకు ?17,19,000/-విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,అనారోగ్యంతో ఆసుపత్రి పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ,పేదవాడి కన్నీళ్లు తుడిచే విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. నేడు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని,నిరుపేదల పక్షాన ఉండి వారిని ఆదుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,సర్పంచులు,యువజన నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను అడుగుజాడల్లో నడవాలి...

**- డోర్నకల్‌లో ఘనంగా బాబాసాహెబ్ విగ్రహానికి పాలాభిషేకం..**


**- కాంగ్రెస్ నాయకుడు పెద్దపల్లి దిలీప్**

డోర్నకల్, ఏప్రిల్ 14(వార్త పత్రిక) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఆచరణలోకి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకుడు పెద్దపల్లి దిలీప్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని



ఒకటో వార్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి, పాలాభిషేకం చేశారు.
?ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ.. దేశ గమనాన్ని మార్చిన మహోన్నత శక్తి అంబేద్కర్ అని కొనియాడారు. 289 మంది రూపకర్తలు కలిసి, దాదాపు మూడు సంవత్సరాల (2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల) కఠోర శ్రమతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని మనకు అందించారని గుర్తుచేశారు. ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## యోగా చేయడంపై చాలా మందికి ఉండే అపోహాలు ఇవే.. నిపుణులు ఏమంటున్నారంటే..




యోగా సాధనను సరిగ్గా చేస్తే అది కేవలం ట్రెండ్‌గా కాకుండా జీవితాంతం ఆరోగ్యం, మానసిక సమతుల్యతకు బలమైన పునాది వేస్తుంది. అయితే ప్రాచుర్యం పెరిగిన కొద్దీ కొన్ని అపోహాలు కూడా పెరిగాయి. యోగా అంటే ఏమిటి, అది శరీరానికి ఎలా శిక్షణ ఇస్తుంది, ఫలితాలు ఎలా కనిపిస్తాయి అన్న విషయాల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ అపోహాలు కొనసాగుతున్నాయి. సురక్షిత సాధన ఎలా ఉండాలో కూడా చాలా మందికి తెలియదు. యోగాపై ఉన్న అపోహల గురించి అలాగే దాని వెనుక ఉన్న నిజాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.కేవలం ఆసనాలు మాత్రమే కాదు..యోగా అంటే కేవలం ఆసనాలు మాత్రమే అనుకుంటారు చాలా మంది. యోగాను కేవలం నేడు ఎన్ని ఆసనాలు చేశాం అనే స్థాయికి పరిమితం చేస్తే అది ఒక ప్రదర్శనగా మారుతుంది. వాస్తవానికి ఆసనాలు యోగాలో ఒక భాగం మాత్రమే. శ్వాస, దృష్టి, అవగాహన కూడా అంతే ముఖ్యమైనవి. కేవలం ఆకారాలపై దృష్టి పెట్టడం వల్ల ఒత్తిడి, పోలికలు పెరిగి ఆరోగ్యానికి బదులుగా సమస్యలు వస్తాయి. ఆసనాలను సాధనలో స్థిరత్వం కోసం ఉపయోగించాలి, ప్రదర్శన కోసం కాదు. యోగా కేవలం స్ట్రెచింగ్ మాత్రమే, శక్తి పెరగదు అనే అపోహ కూడా చాలా మందికి ఉంటుంది. యోగాను చాలామంది కేవలం వంపులు, స్ట్రెచింగ్‌గా భావిస్తారు. కానీ సరైన విధంగా చేస్తే ఇది శరీరానికి బలం, సమతుల్యత, కండరాల నియంత్రణ, కీళ్ల స్థిరత్వాన్ని పెంచుతుంది. ప్లాంక్ (ఫలకాసనం), చైర్ పోజ్, సూర్య నమస్కారాల వంటివి శక్తిని పెంచే సాధనలు. యోగాతో పాటు ఇతర వ్యాయామాలు చేయడం కూడా మంచిదే. ముఖ్యంగా శరీరానికి ఏది సరిపోతుందో అదే ఎంచుకోవాలి. అదే విధంగా యోగా ఫలితాలు ఆలస్యంగా వస్తాయనే అపోహ కూడా ఉంది. యోగా ఫలితాలు వెంటనే కనిపించవని చాలామంది భావిస్తారు. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. ఒత్తిడి తగ్గడం, శ్వాస మెరుగుపడటం, నిద్ర బాగా పట్టటం వంటి ప్రయోజనాలు త్వరగా కనిపిస్తాయి. అయితే కండరాల బలం, శరీర నిర్మాణ మార్పులు రావడానికి సమయం పడుతుంది. సరైన ఫలితాలు పొందాలంటే నిరంతర సాధన అవసరం. ఫలితాలను కొలిచే విధానం కూడా సరైనదై ఉండాలి. యోగా ఎవరికైనా అనుకూలమే..అలాగే యోగా ప్రారంభించడానికి ఫ్లెక్సిబిలిటీ, ఫిట్‌నెస్ అవసరమని చాలా మంది భావిస్తారు. యోగా చేయాలంటే ముందుగా శరీరం వంగాలి, ఫిట్‌గా ఉండాలి అనుకోవడం పెద్ద అపోహ. యోగా ప్రతి ఒక్కరికీ అనుకూలంగా మార్చుకునే విధంగా ఉంటుంది. కుర్చీలు, గోడ సపోర్ట్, ఇతర మార్పుల వంటివి అందుకే ఉన్నాయి. శరీరం ఎలా ఉందో అలా ప్రారంభించాలి. సరైన మార్గదర్శకత్వంలో సాధన చేస్తే ఎవరికైనా యోగా సాధ్యమే. యోగా సాధన సాధారణంగా మంచిదే అయినా అది పూర్తిగా ప్రమాద రహితం కాదు. తప్పుగా చేసే ఆసనాలు, అధిక ఒత్తిడి, నొప్పిని పట్టించుకోకపోవడం వల్ల గాయాలు వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా కంటి సమస్యలు, అధిక రక్తపోటు, గుండె సమస్యలు, ఎముకల బలహీనత, గర్భధారణ వంటి పరిస్థితుల్లో వైద్య సలహా తీసుకోవాలి. నిపుణుల మార్గదర్శకత్వంలో సాధన చేయడం తప్పనిసరి. యోగాను ప్రదర్శనగా కాకుండా జీవన విధానంగా చూడాలి. ఇది కేవలం ఆసనాలు, స్ట్రెచింగ్ కాదు, అందరికీ అందుబాటులో ఉన్న సాధన. సరైన మార్గంలో, నిరంతరంగా చేస్తే యోగా శరీరానికి బలం, మనసుకు స్థిరత్వం, జీవితానికి నమ్మకాన్ని అందిస్తుందని యోగా నిపుణులు తెలియజేస్తున్నారు.

## వాటర్ ఫాస్టింగ్ అంటే ఏమిటి.. ఎలా చేయాలి.. దీంతో కలిగే లాభాలు ఏమిటి..



వాటర్ ఫాస్టింగ్ అనేది 24 నుండి 72 గంటల పాటు ఎలాంటి ఆహారం లేదా కాలరీల పానీయాలు తీసుకోకుండా కేవలం నీటినే తీసుకునే పద్ధతి. ఇటీవల కాలంలో ఇది ఒక ప్రముఖ ఆరోగ్య ట్రెండ్‌గా మారింది. బరువు తగ్గడం, మెటబాలిజం మెరుగుపరచడం కోసం చాలా మంది ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్, టైమ్-రిస్ట్రిక్టెడ్ ఈటింగ్ వంటి పద్ధతులను అనుసరిస్తున్నారు. అయితే ప్రతి ఫాస్టింగ్ విధానం అందరికీ ఒకే విధంగా పనిచేయదు. నిపుణుల ప్రకారం వాటర్ ఫాస్టింగ్ సమయంలో శరీరంలో జరిగే మార్పులు దశలవారీగా ఉంటాయి. మొదటి 12 గంటల్లో శరీరం నిల్వలో ఉన్న గ్లూకోజ్‌ను వినియోగిస్తుంది. 12 నుండి 24 గంటల మధ్య శరీరం కీటోసిస్ దశలోకి ప్రవేశించి కొవ్వును ఎనర్జీగా ఉపయోగించడం ప్రారంభిస్తుంది. 24 గంటల తర్వాత ఆటోఫాజీ అనే ప్రక్రియ ప్రారంభమవుతుంది, ఇందులో కణాలు తమలోని పాడైన భాగాలను శుభ్రం చేసుకుంటాయి.టైప్ 2 డయాబెటిస్, బరువు తగ్గేందుకు..అలాగే వాటర్ ఫాస్టింగ్ వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచి రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. లెప్టిన్ హార్మోన్ పనితీరును మెరుగుపరచి ఆకలి నియంత్రణలో సహకరిస్తుంది. దీని వల్ల ఒబేసిటీ, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదం తగ్గుతుంది. బరువు తగ్గడంలో కూడా ఇది సహాయపడుతుంది. కాలరీలు తీసుకోకపోవడంతో శరీరం నిల్వలో ఉన్న కొవ్వును ఉపయోగించి శక్తిని పొందుతుంది. మొదట్లో తగ్గేది నీటి బరువు అయినప్పటికీ, తరువాత కొవ్వు తగ్గుదల కూడా జరుగుతుంది. అంతేకాకుండా వాటర్ ఫాస్టింగ్ వల్ల హై బ్లడ్ ప్రెషర్, కొలెస్ట్రాల్, వాపులు వంటి రిస్క్ ఫ్యాక్టర్లు తగ్గి గుండె వ్యాధులు, డయాబెటిస్, కొన్ని క్యాన్సర్ల ప్రమాదం కూడా తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థకు విశ్రాంతి లభించి, శరీరం రిపేర్, రీజనరేషన్ ప్రక్రియలపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుంది. కొంతమందికి ఇది మాన సికంగా కూడా ఉపయోగపడుతుంది. మెదడు స్పష్టత పెరగడం, బ్రెయిన్ ఫాగ్ తగ్గడం, మానసిక ప్రశాంతత పెరగడం వంటి లాభాలు కలుగుతాయి.వైద్యుల సలహాతోనే..అయితే వాటర్ ఫాస్టింగ్‌కు కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయి. తలనొప్పి, తల తిరగడం, అలసట, శక్తి లేమి, డీహైడ్రేషన్, కండర ద్రవ్యరాశి తగ్గడం, పోషక లోపాలు వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి.

## విధివిధానాలు వచ్చే వరకు ఆగాల్సిందే.. హైడ్రా కూల్చివేతలకు హైకోర్టు బ్రేక్






**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రాకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. హైడ్రా విధులకు సంబంధించిన స్పష్టమైన విధివిధానాలు, మార్గదర్శకాలను న్యాయస్థానానికి సమర్పించే వరకు అక్రమ నిర్మాణాల కూల్చివేతలు నిలిపివేయాలని తాజాగా హైకోర్టు ఆదేశించింది. అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన రైతు ఎం.ఎ.షరీఫ్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై సోమవారం (ఏప్రిల్ 13న) విచారణ చేపట్టిన జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తెల్లవారుజామున 4.30 గంటలకే వందలాది మంది సిబ్బందితో వచ్చి ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా 100 ఏళ్ల నాటి ఇంట్లోని నీటి ట్యాంకు, కాంపౌండ్ వాల్ కూల్చివేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమయంలో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొందని వివరించారు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్పింగ్‌లను కోర్టుకు సమర్పించగా.. న్యాయమూర్తి వాటిని చూశారు. వీడియోలో నీలం రంగు యూనిఫాంలో వందలాది మంది సిబ్బంది గుమిగూడి ఉండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నోటీసు ఇవ్వకుండా ఒక భారీ కట్టడాన్ని కూల్చివేయడం రాజ్యాంగ విరుద్ధమని అభిప్రాయపడ్డారు. ఒక నిర్మాణం అనధికారికమని అధికారులు భావిస్తే. అది కడుతున్నప్పుడే ఎందుకు అడ్డుకోలేదని హైకోర్టు ప్రశ్నించింది. అనుమతులు లేకుండా కడుతుంటే ఇన్నాళ్లూ మౌనంగా ఉండి ఇప్పుడు అకస్మాత్తుగా కూల్చివేస్తామంటే ఎలా అని నిలదీసింది. ప్రభుత్వం జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్ 374బీ కింద హైడ్రాకు అధికారాలు ఇచ్చినప్పటికీ చట్టపరమైన ప్రక్రియను పాటించాల్సిందేనని న్యాయస్థానం స్పష్టం చేసింది. దాదాపు వందకు పైగా కేసుల్లో హైడ్రా ప్రతివాదిగా ఉందని.. ఎక్కడా ప్రామాణిక విధానం అనుసరించినట్లు కనిపించడం లేదని కోర్టు అభిప్రాయపడింది. కాగా, చెరువులు, నాలాలు, నీటి వనరులు, పార్కులు, ప్రజా రహదారుల పునరుద్ధరణ కార్యక్రమాలను హైడ్రా యథావిధిగా చేపట్టవచ్చునని హైకోర్టు తన ఉత్తర్వుల్లో కొన్ని వెసులుబాట్లను కల్పించింది. నివాస ప్రాంతాల్లోని అంతర్గత రహదారులు, ప్రహరీ గోడల తొలగింపు వంటి బలవంతపు చర్యలు మాత్రం చేపట్టకూడదని ఆదేశించింది. మున్సిపాలిటీ చట్టాల ప్రకారం నోటీసులు ఇచ్చి.. వివరణ కోరిన తర్వాతే తదుపరి చర్యలు ఉండాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ భూముల కబ్జాను అడ్డుపెట్టుకుని పిటిషనర్లు 1000 ఎకరాల భూమిని ఆక్రమించారని అదనపు అడ్వొకేట్ జనరల్ వాదించినప్పటికీ.. చట్టపరమైన నిబంధనలు పాటించకపోవడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. ఐలాపూర్ భూములకు సంబంధించి యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశిస్తూ.. హైడ్రా తన పూర్తి విధివిధానాలను కోర్టు ముందు ఉంచాలని ఆదేశించింది. ప్రభుత్వ లక్ష్యం మంచిదైనప్పటికీ అనుసరించే విధానం చట్టబద్ధంగా ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

## రేపు కరువొస్తే రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జవాబుదారి అవుతరు



**హైదరాబాద్ :** ప్రాణహిత నదీజలాలు వినియోగంలోకి రావాలంటే మీకు తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మించాలనే ఆలోచన లేదు..చొరవ లేదు. మిగిలింది మేడిగడ్డను మనం పునరుద్ధరింపజేసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాలలోని నివాసంలోఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నిన్నటిదాకా మేడిగడ్డను సాకుగా చూపి కేసీఆర్ దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేసింది. కేసీఆర్ దోషి కాదు.. ఈ తెలంగాణ భవిష్యత్‌ను నిర్మాణం చేసిన స్ఫూర్తి ప్రదాత కేసీఆర్ అని అన్నారు.ఏ విధంగా కాళేశ్వరం ప్రాజెక్టును, మేడిగడ్డ బ్యారేజ్‌ను పునరుద్ధరింపజేసుకోగలుగుతం. ఈ వేసవితో మూడు కాలాలు గడిచిపోయింది. ఇక మిగిలింది రెండు కాలాలు. ఈ రెండు కాలాల్లో కూడా చేస్తా అంటే అయితదా.. కాదా తెలియదు కానీ చెప్తున్న నేను. ఇంతకాలమైతే ప్రకృతి సహకరించి మనకు కరువు రాలేదు. రేపు భవిష్యత్ ఏమవుతదో తెలియదు. రేపు కరువొస్తే దానికి జవాబు దారి ఎవరైతరు.. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అయితదంటు న్నానన్నారు జీవన్ రెడ్డి. కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరింపబడటమే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు ఏకైన మార్గమం టున్న. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వాస్తవానికి అనుగుణంగా కండ్లు తెరినందుకు సంతోషంగా ఉందన్నారు జీవన్ రెడ్డి.

## భానుడి ప్రతాపం.. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** తెలంగాణలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. (మంగళవారం) రాష్ట్రంలో నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 42.4 డిగ్రీలు నమోదు అయ్యింది. ఆదిలాబాద్‌లో 42.3 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో కూడా 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో సాధారణ స్థాయి కంటే 2 నుంచి 3 డిగ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న పరిస్థితి. ఉదయం నుంచే ఎండ తీవ్రత పెరుగుతూ, మధ్యాహ్నం అత్యధిక స్థాయికి చేరుతోంది. ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకంగా కార్మికులు, వృద్ధులు, చిన్నపిల్లలు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. మరికొన్ని రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావొద్దని ప్రజలకు అధికారులు సూచించారు.

## తలుపులు తెరిచి ఉన్నాయి.. వచ్చి సమస్యలు చెప్పుకోవచ్చు




**హైదరాబాద్, ఏప్రిల్14:** ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమా న్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

## మావోయిస్టు ప్రభావం లేదు - వీఐపీల సెక్యూరిటీ విడతల వారీగా తగ్గిస్తాం





**ఆదిలాబాద్ జిల్లా:** తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారినందున ప్రజాప్రతినిధులు, అధికారులకు ఇప్పుడు ఇచ్చే సెక్యూరిటీపై పోలీస్? శాఖ పునః సమీక్ష చేస్తోందని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. ఇక మీదట సెక్యూరిటీ అవసరం ఉండకపోవచ్చని, అయితే ఇప్పటికిప్పుడు సెక్యూరిటీ తగ్గించటం సాధ్యం కాదని భావిస్తున్నట్లు, విడతల వారీగా అమలు చేయాలని యోచిస్తోందని తెలిపారు. ఆదివాసీ సంస్కృతి గొప్పదంటూనే అంతరాలు లేని సమాజం సాధ్యం కాబోదని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా మారుమూల గూడెమైన చింతఘాట్‌కు డీజీపీ శివధర్?రెడ్డి పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆదివాసీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. సంస్కృతి, ఆచారాలు కాపాడుకోవాలని సూచన : అంతరాలు లేని సమాజం, సమానమైన సమాజం ఏర్పాటు చేయడం సాధ్యం కాదని, అలాంటివి పుస్తకాల్లో రాసుకోవడానికి పని కొస్తాయని డీజీపీ అన్నారు. వాస్తవానికి సాధ్యం కాదని, ఆదివాసీల సంస్కృతి, ఆచారాలు, మర్యాదలు చాలా గొప్పగా ఉన్నాయని కొనియాడారు. గూడెంలోని ఆదివాసీలు కలిసికట్టుగా ఉన్నారని, ఆదివాసీల సంస్కృతి, ఆచారాలు కాపాడుకోవాలని డీజీపీ సూచించారు. ఈ ప్రాంతం అభివృద్ధిలో ముందుంది : ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా డీజీపీ శివధర్‌రెడ్డిని ఈ మారుమూల ప్రాంతానికి ఇప్పుడు రావడం ఏంటని ప్రశ్నించగా ఆయన తాను తెలంగాణ మొత్తానికి డీజీపీనని, హైదరాబాద్‌కి మాత్రమే కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు తిరగాల్సి ఉందని తెలిపారు. ఈ ప్రాంతానికి రావడం ఇదే మొదటిసారి అని చెప్పారు. ఆదివారం చోడేగాడ్ ప్రాంతానికి వెళ్లామని, అక్కడ ఆదివాసీ నాయకులు, ప్రజలతో కొన్ని సమస్యలపై చర్చలు జరిపామని తెలిపారు. ఇక్కడ లైబ్రరీతో పాటు మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడానికి ఇక్కడికి వచ్చామని, ఈ ప్రాంతం చోడేగాడ్? దాని కన్నా అభివృద్ధిలో ముందుందని కొనియాడారు. మీ తర్వాత బాధ్యతలు చేపట్టబోయే అధికారికైనా, ప్రభుత్వానికైనా ఏం సలహా ఇస్తారని ప్రశ్నించగా ఉద్యోగ విరమణ తర్వాత చెబుతానని నవ్వుతూ సమాధానం ఇచ్చారు. "తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారినందున ప్రజాప్రతినిధులు, అధికారులకు ఇప్పుడు ఇచ్చే సెక్యూరిటీపై పోలీస్ శాఖ పునః సమీక్ష చేస్తోంది. ఇక మీదట సెక్యూరిటీ అవసరం ఉండకపోవచ్చని, అయితే ఇప్పటికిప్పుడు సెక్యూరిటీ తగ్గించటం సాధ్యం కాదని భావిస్తున్నాం. విడతల వారీగా అమలు చేయాలని యోచిస్తోంది. అంతరాలు లేని సమాజం, సమానమైన సమాజం ఏర్పాటు చేయడం సాధ్యం కాదు. అలాంటివి పుస్తకాల్లో రాసుకోవడానికి పనికొస్తాయి. వాస్తవానికి సాధ్యం కాదు. ఆదివాసీల సంస్కృతి, ఆచారాలు, మర్యాదలు చాలా గొప్పగా ఉన్నాయి. గూడెంలోని ఆదివాసీలు కలిసికట్టుగా ఉన్నారు. ఆదివాసీల సంస్కృతి, ఆచారాలు కాపాడుకోవాలి" శివధర్‌రెడ్డి, డీజీపీగంజాయి రహిత గూడెంగా మారుస్తాం : ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని మారుమూల గూడెమైన చింతఘాట్‌లో డీజీపీ శివధర్‌రెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక ఆదివాసీలు సంప్రదాయ రీతిలో గుస్సాడీ నృత్యాలతో స్వాగతం పలికారు. తర్వాత గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఆదివాసీ పెద్దలను ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాన్ని గంజాయి రహిత గూడెంగా మారుస్తామని చింతఘాట్ గ్రామ పంచాయతీ చేసిన తీర్మానాన్ని ఆదివాసీలు డీజీపీకి అందజేశారు. పోలీస్? శాఖ తరఫున స్థానిక యువతకు హెల్మెట్లను పంపిణీ చేసిన ఆయన, ప్రతి ఊరికో గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హెల్మెట్లను ఇంట్లోనే ఉంచకుండా వాహనాన్ని నడిపేటప్పుడు ధరించాలని కోరారు. మిమ్మల్ని ఎవరూ ఏం చేయలేరు : "ప్రతి గ్రామానికి ఓ లైబ్రరీ ఉండాలి. మన చేతిలో సెల్‌ఫోన్ లేకున్నా సరే కానీ పుస్తకం మాత్రం ఉండాలి. ఆ లైబ్రరీని అందరూ ఉపయోగించుకోవాలి. పుస్తకాలను బీరువాలో పెట్టేస్తే కాదు. చాలా మంచి పుస్తకాలు ఉన్నాయి. నేను చూశాను. ముఖ్యంగా పరీక్షల కోసం చాలా ఉపయోగపడేవి ఉన్నాయి. ఫోనులో వచ్చే రీల్స్?, యూట్యూబ్‌లో వచ్చే పాటలు చూస్తే సమయం వృథా అవుతుంది. గంటన్నర సేపు లైబ్రరీలో కూర్చున్నారంటే చాలా నాలెడ్జ్? వస్తుంది. ఆ నాలెడ్జ్?తో మిమ్మల్ని ఎవరూ ఏం చేయలేరు. ఆ లైబ్రరీని ఉపయోగించుకుని చదువుకుంటే మంచి మంచి ఉద్యోగాలు వస్తాయి." ఆదివాసీ యువతకు తెలిపారు. హెల్మెట్లను ధరించమంటూ సూచనలు : ఆదివాసీ పెద్దలతో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన డీజీపీ శివధర్?రెడ్డి పాల్గొన్నారు. పోలీసుశాఖ తరపున స్థానిక యువతకు డీజీపీ హెల్మెట్లను పంపిణీ చేశారు. ప్రతి ఊరికి ఓ గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవాలని డీసీపీ మాట్లాడారు. చేతిలో సెల్‌ఫోన్ లేకపోయినా ఫరువాలేదు కానీ పుస్తకం ఉంచుకోవాలని హితవుచెప్పారు. హెల్మెట్లను ఊరికే ఇంట్లో ఉంచుకోవద్దని వాహనాన్ని నడుపుతున్నప్పుడు ధరించాలని డీజీపీ ఊరి ప్రజలకు సూచించారు.

## వేస్ట్ వాటర్‌కూ భారీగా డిమాండ్.. గేటెడ్ కమ్యూనిటీల నుంచి జలమండలి కొనుగోలు



**హైదరాబాద్ :** సాధారణంగా ప్రజలు జలమండలి నుంచి నీటిని కొనుగోలు చేయడం మనకు తెలుసు. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో వేసవి తాపం మట్నదలవుగా.. భూగర్భ జలాలు అడుగంటిపోవటంతో నీటికి డిమాండ్ పెరిగింది. భారీగా ట్యాంకర్లు బుక్ చేస్తున్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారింది. గేటెడ్ కమ్యూనిటీలలోని ప్రైవేట్ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల (గ్రూ) ద్వారా శుద్ధి చేసిన నీటిని జలమండలి తిరిగి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఒక్కో ట్యాంకర్ నీటికి రూ.50 నుంచి రూ.100 వరకు చెల్లించేందుకు బోర్డు రెడీ అయింది. హైదరాబాద్‌లోని వివిధ గేటెడ్ కమ్యూనిటీలలో రోజుకు దాదాపు 200 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేస్తున్నారు. ఇందులో తక్కువ నీటిని మాత్రమే గార్డెనింగ్, ఫ్లషింగ్ కోసం వాడుతుండగా.. మెజారిటీ నీరు నాలాల ద్వారా కుంటలు, చెరువుల్లోకి వృథాగా కలిసిపోతోంది. ఈ వృథాను అరికట్టి ఆ నీటిని పునర్వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా జలమండలి కీలక నిర్ణయం తీసుకుంది. శుద్ధి చేసిన ఈ గ్రే వాటర్ సేకరణ కోసం జలమండలి ప్రత్యేకంగా రెడ్ కలర్ ట్యాంకర్లను ప్రవేశపెట్టనుంది. తాగే నీటి సరఫరా కోసం ప్రస్తుతం బ్లూ రంగు ట్యాంకర్లు వాడుతున్నారు. శుద్ధి చేసిన మురుగునీటి కోసం ఎరుపు రంగు ట్యాంకర్లను కేటాయించారు. గేటెడ్ కమ్యూనిటీలు తమ వద్ద ఉన్న నీటిని విక్రయించడానికి జలమండలిని సంప్రదిస్తే.. ఖాళీ ట్యాంకర్ నేరుగా వారి వద్దకు పంపి నీటిని సేకరించనున్నారు. ఈ నీటిని దేనికి ఉపయోగిస్తారు : సేకరించిన నీటి నాణ్యతను పరీక్షించిన తర్వాత.. దానిని తాగేందుకు కాకుండా ఇతర అవసరాలైన భవన నిర్మాణాలు, లాండ్‌స్కేపింగ్, గోల్ఫ్ కోర్స్ నిర్వహణ, పారిశ్రామిక అవసరాల కోసం వినియోగిస్తారు. ప్రస్తుతం నగరంలో శుద్ధి చేసిన నీటిలో 2 శాతం కంటే తక్కువే వాడుతున్నట్లు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కొత్త వాటర్ బ్యాంక్ ద్వారా దీనిని 2000 ఎంఎల్డీలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టును పైలట్ ప్రాతిపదికన మూడు ట్యాంకర్లతో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. డిమాండ్‌ను బట్టి వీటి సంఖ్యను పెంచనున్నట్లు వెల్లడించారు. ఢిల్లీకి చెందిన ఒక సంస్థ ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో నీటి డిమాండ్ పెరిగిందన్నారు. గతేడాది మార్చిలో 2.1 లక్షల ట్యాంకర్ల వినియోగం ఉంటే.. ఈ ఏడాది ఆ సంఖ్య 2.24 లక్షలకు చేరుకుందన్నారు. ప్రతి రోజూ సరాసరి 7500 ట్యాంకర్లు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. డొమస్టిక్ ట్యాంకర్ రూ.500, కమర్షియల్ అయితే రూ.850 చొప్పున వసూలుచేస్తున్నట్లు జలమండలిఅశోక్ రెడ్డి తెలిపారు.

## పెరిగిన కార్ల వినియోగం.. ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రం



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** భాగ్యనగరంలో వాహనాల వాడకం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఒకప్పుడు సామాన్యుడికి కారు అనేది ఓ కల అనే చెప్పుకోవాలి. ఇప్పుడా పరిస్థితి లేదు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కార్లను కొనుగోలు చేస్తున్నారు. ఆదాయం పెరగడం, సులభంగా బ్యాంక్ లోన్లు లభ్యం కావడం వంటి కారణాలతో సామాన్యుడు కూడా కారుకు సై అంటున్నాడు. ఫలితంగా నగరంలో ఎక్కడపడితే అక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ముఖ్యంగా ఐటీ హబ్‌లైన రాయదుర్గం, ఖాజాగూడ, బయోడైవర్సిటీ జంక్షన్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తెగ ఇబ్బందులు పడుతున్నారు. రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజాగూడ జంక్షన్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నుంచి బయోడైవర్సిటీ జంక్షన్ వరకు, గెలాక్సీ బై ఆరో రియాల్టీ ప్రాంతాల్లో నిరంతరాయంగా ట్రాఫిక్ జామ్ కొనసాగుతోంది. ఐటీ ఉద్యోగులు, టెక్ కంపెనీలు, షాపింగ్ మాల్స్ కారణంగా ఈ ప్రాంతాల్లో వాహనాలు భారీగా క్యూ కడుతున్నాయి. అటు.. హైటెక్ సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో ఉద్యోగులు గంటల తరబడి చిక్కుకుపోవాల్సిన పరిస్థితి నెలకొంది.

## అడ్డంగా



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేసే వారిని తాము వదిలిపెట్టమని.. కాంగ్రెస్ నేత, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సోమవారం రోజున మంథనిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలోనే తీవ్ర హెచ్చరికలు చేశారు. మంథనిలో ప్రతీ రోజు మంత్రి శ్రీధర్ బాబు ఉండకపోవచ్చని.. కానీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎవరైనా బెదిరించినా.. ఏమైనా జరిగినా.. తాము 2 గంటల్లోనే వస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఎవరైనా అడ్డంగా మాట్లాడితే వారిని అడ్డంగా నరుకుతాం అంటూ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తీవ్ర హెచ్చరికలు చేశారు. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే పదవిలో ఉన్న మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.. ఇలా బహిరంగంగా హెచ్చరికలు చేయడం పట్ల ప్రతిపక్షాలతోపాటు సోషల్ మీడియాలోనూ నెటిజన్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యల వ్యవహారం తీవ్ర దుమారం రేపుతున్న వేళ.. మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. రాజ్ ఠాకూర్ శాంతిని కోరుకునే వ్యక్తి అని చెప్పిన మంత్రి శ్రీధర్ బాబు.. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చాలా మంది బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తాజాగా నియోజకవర్గంలో జరిగిన సమావేశంలో హస్తం పార్టీ కార్యకర్తలకు ధైర్యం చెప్పే క్రమంలో ఎమ్మెల్యే అలాంటి వ్యాఖ్యలు చేశారని క్లారిటీ ఇచ్చారు. మంథనిలో నిర్వహించిన సమావేశంలో భాగంగా అక్కడికి వచ్చిన కార్యకర్తలు.. తమ కష్టాలు, బాధలు చెప్పినప్పుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆ విధంగా స్పందించాల్సి వచ్చిందని వివరణ ఇచ్చారు. అయితే ఎవరైనా శాంతికి విఘాతం విధంగా ప్రవర్తించినా.. అలాంటి చర్యలు చేపట్టినా తాము కచ్చితంగా ఖండిస్తామని తేల్చి చెప్పారు.

# డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు స్పీకర్, హోం మంత్రి



**అనకాపల్లి జిల్లా, ఏప్రిల్ 14:** నాతవరంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభి ంచారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజ న పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ ప్రక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభిం చారు. ?హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసం గాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటా యని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియా డారు. అయ్యన్న పాత్రుడు నా రాజకీయ గురువు: హోం మంత్రిఅయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానని హోం మంత్రి వంగలపూడి అనిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. సభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని తెలిపారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవి తాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు.

# ఇలా చేస్తే అమరావతికి తిరుగుండదు.. మావిగన్‌పై చర్చ వేళ చంద్రబాబుకు విజయసాయి రెడ్డి సలహాలు


**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరా వతికి సంబంధించి మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మావిగన్ ప్రతిపా దనపై చర్చ జరుగుతున్న వేళ.. విజయ సాయిరెడ్డి రాజ ధాని అంశంపై కొన్ని సల హాలు, సూచనలు చేస్తూ చేసిన ట్వీట్ చర్చ నీయాంశమైంది. బెంగ ళూరును 1537లో కెంపె గౌడ, హైదరాబాద్‌ను 1591లో మహ మ్మద్ కులీ కుతుబ్‌ు షా, చెన్నైని 1639 బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఫ్రాన్సిస్ డే ఆధ్వర్యంలో స్థాపించిందన్నారు. ఈ మూడు మహానగరాలుగా మారడానికి వందల సంవత్సరాలు పట్టిందని.. బెంగళూరు 500, హైదరాబాద్ 430, చెన్నైకి 380 ఏళ్లు పట్టింది అన్నారు. ఈ మూడు నగరాలు హడావిడిగా నిర్మించలేదని.. తరతరాలుగా రూపుదిద్దుకునా ్నయన్నారు. అమరావతి ని అప్పుల డబ్బుతో, గొప్ప భ్రమలతో రాత్రికి రాత్రే నిర్మించలేమ న్నారు విజయసాయిరెడ్డి. ముఖ్యంగా ప్రస్తుతం



రాజధాని గురించి చెప్పుకుంటున్నట్లుగా సెల్ఫ్ ఫైనాన్సింగ్ (స్వయం సమృద్ధి) కాదన్నారు. అందుకే ముందుగా అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు, ప్రభుత్వ ఉద్యోగులకు అవసరమైన గృహాల వంటి ప్రాథమిక సౌకర్యాలను నిర్మించాలన్నారు. అమరావతిలో నిర్మాణాలను అక్కడితో ఆపేసి.. ప్రజలు, వ్యాపారాలు, కాలంతో పాటు అమరావతి సహజసిద్ధంగా ఎదగనివ్వాలని సలహా ఇచ్చారు. రాజధాని నగరం అప్పులతో కాకుండా, బలంతో ఎదగాలన్నారు. ఆకర్షణీయమైన డిజైన్లు, భారీ మౌలిక సదుపాయాలపై ఇష్టం వచ్చినట్లుగా ఖర్చు చేయడం దార్శనికత కాదని, అది ఆర్థికంగా దుబారా అవుతుందన్నారు విజయసా యిరెడ్డి. అనవసరంగా ఖర్చు చేసే ప్రతి రూపాయి రేపు ఆంధ్రప్రదేశ్ ప్రజలపై భారం అవుతుందన్నారు. ఆదాయం రాని ప్రాజెక్టులకు ఇచ్చే రుణాలు మంచిది కాదని.. పైగా అవి ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై భారం మోపుతాయ న్నారు. పరిపాలనకు కార్యాచరణ అవసరం ఉందని.. మౌలిక సదుపాయాలపై ఇష్టం వచ్చినట్లుగా ఆడంబ రమైన నిర్మాణం కాదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం జాగ్రత్తపడకపోతే అమరావతి ఒక ఆదర్శ రాజధానిగా కాదు.. ఒక భారీ దుబారా ప్రాంతంగా మారే విజయసాయి రెడ్డి. మరోవైపు అమరావతిలో సామాజిక న్యాయం కోసం ధర్మదీక్ష చేస్తున్న భారత చైతన్య యువజన () పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ బోడె రామచంద్ర యాదవ్‌కు తన సంపూర్ణమైన మద్దతు తెలియచేస్తున్నాను అంటూ మరో విజయసాయిరె ఒడ్డి ట్వీట్ చేశారు. విజసాయిరెడ్డి త్వరలోనే మీడియా రంగంలోకి అడుగుపెట్టబోతున్నట్లు ఇటీవల ప్రకటించర్శ్న.

# ఏపీలో అగ్నిమాపక శాఖ వారోత్సవాలు.. అమరవీరుల స్మృతికి డీజీపీ నివాళి

**విజయవాడ, ఏప్రిల్ 14:** రాష్ట్రంలో అగ్నిమా పక శాఖ వారోత్సవాలు ప్రారంభమ య్యాయి. విజయవాడలోని గవర్నర్‌పేటలో అగ్నిమాపక శాఖ హెడ్ క్వార్టర్స్‌లో వారోత్సవాల ప్రార ంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఫైర్ డీజీ వెంకట రమణ పాల్గొన్నారు. అమరవీరుల స్మృతికి నివాళులర్పించిన డీజీపీ.. అనంతరం జెండాను అవగతం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. 'ఈ రోజు కేవలం స్మరణ దినం మాత్రమే కాదు. ఈ దేశానికి అగ్నిమాపక శాఖ ఏ సేవలు అంది స్తుందో గుర్తుచేసే రోజు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ధైర్యవంతులైన అగ్ని మాపక సిబ్బందికి మేము నివాళులర్పిస్తున్నాం' అని అన్నారు. 1944లో ముంబై విక్టోరియా డాక్‌లో 'ఎస్.ఎస్. ఫోర్ట్ స్టైన్' నౌకలో సంభవించిన భారీ పేలుడులో సుమారు 66 మంది అగ్నిమాపక సిబ్బంది సహా 3000 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఆ త్యాగం కేవలం చరిత్ర మాత్రమే కాదు.. నేటి అగ్నిమాపక సేవలకు బలమైన పునాది అని డీజీపీ వ్యాఖ్యానించారు. ప్రమాదం సంభవించినప్పుడు ప్రతి ఒక్కరూ అక్కడి నుంచి పారిపోవాలని చూస్తారని.. కానీ అగ్నిమాపక సిబ్బంది మాత్రమే లోపలికి వెళ్లి





ప్రాణాలను కాపాడతారని డీజీపీ అన్నారు. ఇది క్రమశిక్షణతో కూడిన ధైర్యం, నిరంతర శిక్షణ, ప్రజల సేవ పట్ల నిబద్ధత అని చెప్పుకొచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అగ్నిమాపక సేవలు విస్తరించాయన్నారు. పట్టణీకరణ, పారిశ్రామిక విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి కారణంగా ప్రమాదాల తీవ్రత పెరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖ కేవలం ప్రమాదం జరిగినప్పుడు స్పందించే స్థాయి నుంచి డేటా, సాంకేతికత ఆధారంగా ముందుగానే అప్రమత్తమయ్యే దిశగా మారుతోందని వివరించారు. బాణసంచా పరిశ్రమలు, పారిశ్రా మిక, రసాయన విపత్తులు వంటి అనేక సవాళ్లను చూస్తున్నామని డీజీపీ తెలిపారు. భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపార సంస్థలు, ప్రైవేట్ కార్యాలయాల నిర్వాహకులు బాధ్యతగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరూ కలిసి భద్రతా పరికరాలను ఏర్పాటు చేసుకుని, నిబంధనలను పాటించాలన్నారు. పౌరులకు అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖ చాలా కాలం తర్వాత కొత్త పరికరాలను తీసుకురావడం ద్వారా తన సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకుందని డీజీపీ వెల్లడించారు. ?విపత్తు నిర్వహణలో అగ్నిమాపక శాఖ పాత్ర చాలా కీలకమైనదన్నా రు. తుఫానులు, వరదలు, భవనాలు కూలిపోవడం, పారిశ్రామిక ప్రమాదాలు, రెస్క్యూ ఆపరేషన్లు ఇలా ఏ విపత్తులోనైనా వారే మొదట స్పందిస్తారని చెప్పారు. అగ్ని ప్రమాదాలను నివారించడం ఉమ్మడి బాధ్యతగా పేర్కొన్నారు. అగ్నిమాపక, పోలీస్, విపత్తు, ఆరోగ్య శాఖలన్నీ కలిసి ఒకే వ్యవస్థగా పనిచేయాలన్నారు. ?భవిష్యత్తులో అగ్నిమాపక భద్రతలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తాం: అగ్నిమాపక శాఖ డీజీఏప్రిల్ 14 నుంచి 20 వరకు వారం రోజుల పాటు అగ్నిమాపక శాఖ వారోత్సవాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు ఫైర్ డీజీ వెంకటరమణ తెలిపారు. ఈ ఏడాది థీమ్ 'సురక్షిత పాఠశాలలు, సురక్షిత ఆసుపత్రులు, అగ్నిమాపక భద్రతపై అవగాహన ఉన్న సమాజం, అగ్ని ప్రమాదాల నివారణకు కలిసి పనిచేస్తాయి' అని ప్రకటించారు. మార్చి 2025 నుంచి మార్చి 2026 వరకు సుమారు 13,000 ఫైర్ కాల్స్‌కు స్పందించినట్లు వెంకటరమణ వెల్లడించారు. మిచాంగ్ తుఫాను, భారీ వరదలు, బాణసంచా పేలుళ్లు, బస్సు ప్రమాదాల సమయంలో అగ్నిమాపక సిబ్బంది ధైర్యంగా సేవలు అందించారని చెప్పారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 1,230 ఆసుపత్రులు, పాఠశాలల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించి ప్రజల్లో భద్రతా అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో 252 కోట్ల రూపాయలతో అత్యాధునిక అగ్నిమాపక పరికరాలు, సేఫ్టీ ఎక్విప్‌మెంట్స్ కొనుగోలు చేశామని తెలిపారు. ఇటీవల వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారని ఫైర్ డీజీ వెంకటరమణ వివరించారు.

# ముగిసిన విధ్వంసం.. మొదలైన పునర్నిర్మాణం: మంత్రి పార్థసారథి

**అమరావతి, ఏప్రిల్ 14:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడ ంతున్నారు. వైసీపీ సాగించిన ఈ 'ఉన్మాద రాజకీయాలు' చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో జరిగిన ప్రెస్‌మీట్‌లో కార్యక్రమంలో మంత్రి పార్థసారథి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రిపార్థసారథి మాట్లాడు తూ. 'గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవిం చాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతు ల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతి పక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించ డంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న



వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ, ఆర్థికంగా రాష్ట్రాన్ని దివాలా తీయించారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారు. మహిళలపై దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుతు న్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారి బాధ్యతారాహిత్యాని కి పరాకాష్ట. వైసీపీ అరాచకాలను భరించలేక ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది' అని అన్నారు.

# జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం

**అమరావతి, ఏప్రిల్ 14:** జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోం దని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా ఏపీ నిలవనుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. హార్బర్ నిర్మాణం ద్వారా 25 వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మార



బోతున్నాయని మంత్రి అనగాని అన్నారు. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపాయం కల్పించా మన్నారు. కానీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న మాజీ సీఎం జగన్ రెడ్డి జువ్వలదిన్నెపై విషం కక్కుతు న్నారంటూ విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ఐదేళ్లు అధికా రంలో ఉండి.. ఒక్క హార్బర్‌ను గానీ, ఒక్క పోర్టును గానీ పూర్తి చేయలేకపోయారని అన్నా రు. జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టులకుజగన్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు.

# కసి, పట్టుదలతో ఎవరెస్ట్ శిఖరాలను అధిరోహించండి: మంత్రి లోకేశ్

**అమరావతి, ఏప్రిల్14 :** అమరావతి వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. దేశ చరిత్రలోనే మొదటి సారి..విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా



విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఈ సాహస యాత్రకు సిద్ధం చేశామని తెలిపారు. పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చు: మంత్రి లోకేశ్మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చట ిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. శారీరక వైక ల్యం అనేది ఓ సవాలు మాత్రమేనని, మనసులో కసి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నిరంతర తోడ్పాటు..ప్రత్యేక అవసరాలు గల విద్యార్థు లను కేవలం ఒకసారి గుర్తించి వదిలేయడం కాకుండా, వారిని నిరంతరం ప్రోత్సహించే వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం విద్యాశాఖ మరిన్ని సాహసోపే తమైన కార్యక్రమాలను రూపొంది స్తుందని తెలిపారు. ఈ బృందం నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించడానికి బయలుదేరడం ఏపీకే గర్వకారణమని, వీరు తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని వెల్లడించారు. సమగ్రశిక్ష – వినూత్న ముందడు గుసాధారణంగా ఇలాంటి సాహస యాత్రలు క్రీడాకారులు లేదా అనుభవం ఉన్నవారు చేస్తారని కానీ, సమగ్రశిక్ష విభాగం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేయడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా ర్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపిస్తో దని తెలిపారు. ఎవరెస్ట్ యాత్రకు వెళ్తున్న విద్యార్థుల బృంద నికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతు న్నాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# అలాంటి నాయకత్వంలోనే గొప్ప నగరాలు రూపుదిద్దుకుంటాయి:

**అమరావతి, ఏప్రిల్ 14:** రాజధాని అమరావతి నిర్మాణంపై ఎక్స్ వేదికగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న(స్టాంగ్ కౌంటర్ ఇచ్చారు. అమరావతి అభివృద్ధి, నిర్మాణంపై మాజీ ఎంపీకి బహిరంగ లేఖ రాశారు బుద్దా వెంకన్న. 'అయ్యా విజయసాయి రెడ్డి గారూ.. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలు శతాబ్దాలుగా అభివృద్ధి చెందినవి అనేది నిజమే. కానీ అవి పెద్ద నగరాలుగా మారడానికి ఒక దశలో ప్రభుత్వాలు దూరదృష్టితో పెద్ద స్థాయిలో పెట్టుబడులు పెట్టిన విషయాన్ని కూడా గుర్తించాలి' అని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి దీనికి ముఖ్యమైన ఉదాహరణ అని బుద్దా వెంకన్న చెప్పుకొచ్చారు. 400 సంవత్సరాలుగా కేవలం చారిత్రక నగరంగా ఉన్న హైదరాబాద్‌లో 26 సంవత్సరాల క్రితం ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాదని.. ఐటీ రంగాన్ని ఆకర్షించడానికి చేసిన



వ్యూహాత్మక నిర్ణయమని చెప్పుకొచ్చారు. 400 సంవత్సరాలుగా అక్కడ రూ. 1 లక్ష లేని ఎకరం భూమి ధర.. నేడు రూ.100 కోట్లు పైగా పలుకుతోందని బుద్దా వెంకన్న అన్నారు. ఆ సమయంలో అది 'అవసరం లేని ఖర్చు' అని విమర్శలు వచ్చినా.. నేడు ఆ హైటెక్ సిటీ హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఐటీ హబ్‌గా మార్చిందని తెలిపారు. లక్షలాది ఉద్యోగాలు, ఎంతోమందికి ఉపాధి, అంతర్జాతీయ పెట్టుబడులు, భారీ ఆర్థిక వృద్ధికి ఇది పునాది అయిం దన్నారు. దూరదృష్టి ఉన్న నాయకత్వం ముందు గానే పెట్టుబడులు పెట్టకపోతే ఇంత అభివృద్ధి సాధ్యం కాదని లేఖలో స్పష్టం చేశా రు.అమరావతి విషయ ంలో కూడా ఇదే వర్తిస్తుందన్నారు బుద్దావె ంకన్న. ముందుగా కేవలం అసెంబ్లీ, సచివాల యం నిర్మించి ఆగిపోతే అది ఒక పరిమిత ప్రభుత్వ నగరంగా మాత్రమే మిగిలిపోతుందని తెలిపారు. పెద్ద స్థాయిలో మౌలిక వసతులు, ఆధునిక డిజైన్లు, ప్రణాళికాబద్ధ అభివృద్ధి.. ఇవన్నీ కలిసి పెట్టుబడులను, పరిశ్రమలను, ఉద్యోగాలను ఆకర్షిస్తాయని వెల్లడించారు. 'అమరావతి ప్రపంచ స్థాయి రాజధానిగా మారాలని ప్రజలు నిర్ణయించుకున్నారు కాబట్టే.. మిమ్మల్ని, మీ జగన్‌మోహన్ రెడ్డిని పక్కన పెట్టి చంద్రబాబు నాయుడని ఎన్నుకున్నారు. ఈ వాస్తవాన్ని మీరు గుర్తించాలి' అని పేర్కొన్నారు. రాజధాని కోసం అప్పులు తీసుకోవడం తప్పు కాదని.. అవి సరిగ్గా ఉపయోగిస్తే భవిష్యత్తులో భారీ ఆర్థిక లాభాలు తెస్తాయని టీడీపీ నేత తెలిపారు. ప్రపంచంలోని అన్ని ప్రధాన నగరాలు కూడా మొదట్లో భారీ పెట్టుబడులతోనే నిర్మించబడ్డాయని గుర్తుచేశా రు. రాజధాని నగరం అనేది కేవలం కార్యాల యాల సముదాయం కాదని... అది ఒక రాష్ట్రం ప్రతిష్ఠ, ఆర్థిక శక్తి, భవిష్యత్తు అవకాశాల కేంద్రమన్నారు. అందుకే అమరావతిని చిన్నగా ఆలోచించకుండా పెద్దగా, దీర్ఘకాల దృష్టితో నిర్మించాలని అన్నారు. ఇలాంటి విజన్ ఉన్న నాయకత్వం ఉన్నప్పుడే భవిష్యత్తులో గొప్ప నగరాలు రూపుదిద్దుకుంటాయన్నారు. ఇకనైనా అమరావతిపై అనవసరమైన దుష్ప్రచారాలు ఆపి, ప్రజలతో కలిసి అభివృద్ధికి సహకరించాలన్నారు. 'భవిష్యత్తులో మీరు కూడా మా రాష్ట్రానికి ప్రపంచ స్థాయి రాజధాని ఉంది అని గర్వంగా చెప్పుకోవచ్చు' అంటూ బుద్దా వెంకన్న లేఖలో పేర్కొన్నారు.

# అంబేడ్కర్ స్ఫూర్తితో రాజకీయ నేతలు ముందుకు సాగాలి

**నంద్యాల, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని మంత్రి బీసీ జానర్దన్ రెడ్డి తెలిపా రు. బనగానపల్లె అవుకుమెట్ట దగ్గర అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే నేడు మనమంతా ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతున్నామని మంత్రి వెల్లడించారు. నేటితరం రాజకీయ నాయకులు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. నేడు అవుకుమెట్టలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాన్ని రోడ్డు విస్తరణలో భాగంగా వేరే ప్రాంతానికి తరలించాల్సి ఉందని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఈ విగ్రహం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో సరైన స్థలాన్ని ఎంపిక



చేసి అక్కడ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. స్థానిక నాయకులతో చర్చించి, చిరకాలం గుర్తుండేలా ప్రతిష్మాత్మకంగా తీసుకుని, అనువైన ప్రాంతంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున దళిత సంఘాల నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017 ) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111